క్లుప్తంగా

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



ఎల్కతుర్తి: భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్‌లో లక్కాకులమ్మ జాతర బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు మండ రవి, వ్యవస్థాపకుడు కుక్కముడి ప్రభుదాస్ కోరారు. ఈ మేరకు ఆలయ ప్రాంగణంలో గురువారం వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనె 6 నుంచి 8 వ తేదీ వరకు జరిగే లక్కాకులమ్మ జాతర బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు చల్లూరి శ్రీధర్, కోశాధికారి మంద శ్రీధర్, సభ్యులు కొమురయ్య, రంగయ్య, రవీందర్, రాజవీరాచారి, రాజయ్య, ప్రభాకర్, కుమార్, సుధాకర్, శివ, శ్రీనివాస్, వీరస్వామి, కనుకయ్య పాల్గొన్నారు.

11న 'చలో వరంగల్ కార్పొరేషన్'



హన్మకొండ: మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 11వ తేదీన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొట్ల భిక్షపతి, సీఐటీయూ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఉప్పలయ్య, మున్సిపల్ జేఏసీ నాయకుడు వేల్పుల ధర్మరాజు వెల్లడించారు. హనుమకొండ రాంనగర్, గోకుల్‌నగర్‌లలో మున్సిపల్ కార్మికుల హాజరు పాయింట్ల వద్ద కార్మికులను గురువారం కలిసి నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఖమ్మం, కరీంనగర్ మున్సిపాలిటీల్లో జవాన్లకు, డ్రైవర్లకు ఇస్తున్నట్లుగా వరంగల్ మహానగర పాలక సంస్థలో పనిచేస్తున్న వారికి కూడా నెలకు రూ.19 వేల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇచ్చినట్లుగా ఇక్కడ కూడా మున్సిపల్ కార్మికులకు రూ.21 వేల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్ల అమలుకు 11న గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి, అనంతరం 30న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వివరించారు. సీఐటీయూ అనుబంధ మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్, టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మున్నంగి రఘు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులు కిటకిట..



వరంగల్ చౌరస్తా : రాఖీ పౌర్ణమి సందర్భంగా వరంగల్ ఆర్టీసీ బస్‌స్టేషన్ ప్రాంగణం ప్రయాణికులతో గురువారం కిటకిటలాడింది. బస్సుల కోసం ప్రయాణికులు ఎగబడ్డారు. ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సు సర్వీసులు లేకపోవడంతో పలువురు గంటల తరబడి బస్‌స్టేషన్‌లో నిరీక్షించాల్సి వచ్చింది.

పోగొట్టుకున్న స్మార్ట్ ఫోన్ అప్పగింత



ఖిలా వరంగల్: వరంగల్ రంగశాయిపేటకు చెందిన చిన్నారులు తమ నిజాయితీ చాటుకున్నారు. రోడ్డుమీద దొరికిన స్మార్ట్‌ఫోన్‌ను బాధితుడికి అందించారు. వివరాలు ఇలా ఉన్నాయి. రాఖీ పౌర్ణమి కావడంతో ముగ్గురు స్నేహితులు ముత్తినేని సాయిచరణ్, వర్షిత్ సాయి, రామ్‌చరణ్ గురువారం ఉర్సు రోడ్డు వద్ద కలుసుకున్నారు. సరదాగా సైకిల్ మీద వెళ్తున్న క్రమంలో రోడ్డుపై వారికి స్మార్ట్ ఫోన్ కనిపించింది. అనంతరం ఆ మొబైల్ ఫోన్‌ను యజమానికి అందజేశారు. దాంతో చిన్నారులను పలువురు అభినందించారు.

చీఫ్‌విప్‌కు సన్మానం



కాశిబుగ్గ: హనుమకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్‌ను వరంగల్ లేబర్‌కాలనీకి చెందిన సాదీ ఎన్ఆర్ఐ మహమ్మద్ ఇర్ఫాన్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తొలిజాబితాలో సీఎం కేసీఆర్ పేరును ప్రకటించడంతో చీఫ్ విప్‌కు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ సిరాజుద్దీన్, బిల్డర్ ఫారుఖ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా రాఖీ పండుగ

- జిల్లా వ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు
- 'నూరేళ్లు జీవించు అన్నా' అంటూ ఆశీర్వదించిన ఆడపడుచులు
- కిటకిటలాడిన ఆర్టీసీ బస్సులు

ఎల్కతుర్తి: తోడబుట్టిన అనుబంధానికి రక్షణగా నిలువాలని గుర్తుచేసే రక్షాబంధన్ వేడుకలు గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల్లో సోదరులకు వారి అక్క, చెల్లెళ్లు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. రాఖీలు కట్టిన ఆడపడుచులకు సోదరులు కట్నకానుకలను సమర్పించి దీవెనలు పొందారు. దీంతో ఇంటింటా రాఖీ సందడి నెలకొంది. రాఖీ వేడుకల సందర్భంగా ప్రయాణికులతో ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు కిటకిటలాడాయి.

పరకాల: పట్టణంలో రక్షాబంధన్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. సోదరిమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. నిండునూరేళ్లు జీవించాలని ఆశీర్వదించారు. సోదరులకు రాఖీలు కట్టేందుకు సుదూర ప్రాంతాల నుంచి ఆడపడుచులు ఇళ్లకు చేరుకోగా అక్కా, చెల్లెమ్మలు అప్యాయతా పలకరించి రాఖీలు కట్టాగా సోదరులు కానుకలు సమర్పించారు. అలాగే పట్టణంలోని బ్రహ్మకుమారీ కేంద్రంలో ప్రముఖులకు, రాజకీయ నాయకులకు, అధికారులకు రాఖీలు కట్టారు.

శాయంపేటలో..

శాయంపేట : మండల కేంద్రంలోని శ్రీ మత్స్యగిరిస్వామి దేవాలయంలో, చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు, చిందం కర్ణాకర్‌లు గాయత్రి పూజ చేసి యజ్ఞోపవీతధారణ చేశారు. అనంతరం పలువురికి జంధ్యాలను అందించారు. మండలంలోని పలు గ్రామాల్లో సోదరులకు అక్క, చెల్లెలు రాఖీలు కట్టారు. మత్స్యగిరి స్వామి దేవాలయ చైర్మన్ సామల భిక్షపతి, చేనేత సహకార సంఘం పీఏసీ చైర్మన్ మామిడి శంకర్‌లింగం, పీఏసీ సభ్యులు బూర లక్ష్మీనారాయణ, దాసరి సమ్మయ్య, దిడ్డి ప్రభాకర్, గ్రామస్తులు సామల సదానందం గొట్టిముక్కుల రమేష్, కార్మికులు పాల్గొన్నారు.



శాయంపేట : యజ్ఞోపవీతం చేస్తున్న అర్చకులు



పరకాల : మాజీ ఎమ్మెల్యే భిక్షపతికి రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీలు

కమలాపూర్‌లో..

కమలాపూర్: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గురువారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్నా, చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకైన రాఖీ పండుగ సందర్భంగా అక్కా, చెల్లెళ్లు వారి అన్నదమ్ములకు రాఖీలు కట్టి ఆశీస్సులు అందించారు. చిన్నారులు వారి సోదరులకు రాఖీలు కట్టి సోదర భావాన్ని పంచుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాఖీ పండుగ సందర్భంగా పలు ప్రాంతాల నుంచి ఆడపడుచులు తమ సోదరుల ఇళ్లకు రాకపోకలు సాగించగా ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలు ప్రయాణికులతో కిటకిటలాడాయి. అలాగే మండలంలోని రాఖీల దుకాణాలన్నీ కొనుగోలుదారులతో ఉదయం నుంచి సాయంత్రం వరకూ కళకళలాడాయి.



కమలాపూర్ : హోమం చేస్తున్న పద్మశాలీలు

పద్మశాలీల ఆధ్వర్యంలో జంజిరాల పౌర్ణమి

రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని మండల కేంద్రంలో పద్మశాలి సంఘం పట్టణశాఖ ఆధ్వర్యంలో గురువారం జంజిరాల పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక పద్మశాలి కమ్యూనిటీ హాల్‌లో ఉదయం యజ్ఞోపవీతధారణ, హోమ పూజలు, రక్షాబంధన్ వేడుకలను వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి స్థానిక విశ్వపతి ఆలయంతో పాటు సువర్చలా సహిత ఆంజనేయస్వామి దేవాలయం, శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి పట్టణ శాఖ అధ్యక్షుడు బైరి దశరథం, ప్రధాన కార్యదర్శి పులికంటి రాజేందర్, ఉపాధ్యక్షులు దాసి శంకరయ్య, చేరాల సారంగం, కమిటీ సభ్యులు మెండు రమేష్, మార్గం భిక్షపతి, వావిలాల మురళి, నాసని రాజు, రాము, పులికంటి ప్రభాకర్, పద్మశాలి కుల బాంధవులు కొంపెల్లి శేఖరయ్య, ఆంజనేయులు, గాజుల సతీష్, చేరాల నర్సయ్య, సహదేవ్, నర్సింహస్వామి, నర్సయ్య, నర్సింహస్వామి, శ్రీనివాస్, రమేష్, సత్యం, సాంబయ్య పాల్గొన్నారు.



కమలాపూర్ : కొనుగోలుదారులతో కిక్కిరిసిన రాఖీల దుకాణం



పరకాల: బెంగుళూరు నుంచి వచ్చి సోదరుడికి రాఖీ కడుతున్న సోదరి



ఎల్కతుర్తిలో..



పరకాలలో..



దామెరలో..

ఆత్మకూరులో..

ఆత్మకూరు: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. అక్కా, చెల్లెళ్లు వారి అన్న, తమ్ముళ్లకు ప్రేమపూర్వకంగా రాఖీలు కట్టగా సోదరీమణులు 'నూరేళ్లు జీవించు అన్నా' అంటూ దీవించారు.

ఆలయాల్లో శ్రావణ పౌర్ణమి పూజలు

కాశిబుగ్గ: శ్రావణమాసం రాఖీ పౌర్ణమి, జంధ్యాల పౌర్ణమిని పురస్కరించుకుని కాశిబుగ్గలోని పలు ఆలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంగనాథస్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు చేశారు. మైసమ్మ దేవాలయంలో అభిషేకం నిర్వహించి మహా చండీహోమం నిర్వహించారు. పద్మనగర్ పద్మశాలి భవన్‌లో జంధ్యాల పౌర్ణమి పూజలు చేశారు. పూజా కార్యక్రమాల్లో కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, వంగరి రవి, అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు, రామాచార్యులు, మోతుకూరి సారంగం శాస్త్రి, వేమనూరి నరేష్‌చార్యులు, రాజుచార్యులు, భిక్షపతి శాస్త్రి, వెంకటేష్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



కాశిబుగ్గ మైసమ్మ దేవాలయంలో చండీహోమం నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

సామూహిక గాయత్రీ ధారణ



సామూహిక జంధ్యాల ధారణ చేస్తున్న పద్మశాలీలు

వరంగల్: పవిత్ర శ్రావణమాసంలోని జంధ్యాల పౌర్ణమిని పురస్కరించుకొని అఖిల భారత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు ఆడెపు రవీందర్ ఆధ్వర్యంలో పోచమ్మమైదాన్ జంక్షన్‌లోని సాయిబాబా ఆలయంలో సామూహిక గాయత్రీ ధారణను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి పద్మశాలీలు ప్రత్యేక పూజలు నిర్వహించి గాయత్రీ ధారణ ధరించారు. ఎల్‌బీనగర్‌లోని పద్మశాలీ పరపతి సహాయ సహకార సంఘంలో సామూహిక గ్రాయత్రీ పూజ నిర్వహించి నూతన జంధ్యాధారణ చేశారు. కార్యక్రమంలో నాయకులు వడ్నాల నరేందర్, గోరంటల రాజు, శామంతుల శ్రీనివాస్, సూర్యనారాయణ, యెలుగం శ్రీనివాస్, బేతి అశోక్, సుధాకర్, నాగరాజు, ఎల్లయ్య, సారంగపాణి, రవి, రవీందర్, అవినాశ్, క్రాంతి, చిప్ప వెంకటేశ్వర్లు, రంజిత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

21వ శతాబ్దంలో జీవ నైపుణ్యాలే కీలకం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వాసవి క్లబ్ ప్రతినిధులు

రామన్నపేట: 21వ శతాబ్దంలో జీవ నైపుణ్యాలే కీలకమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నవ నిర్మాణ్ కోచ్ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ అన్నారు. వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో యూ ఆర్ టాపర్స్ శిక్షణ కార్యక్రమంలో గురువారం పాల్గొని విద్యార్థులకు జీవ నైపుణ్యం అనే అంశంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు డొమైన్ విజ్ఞానంతో పాటు సాఫ్ట్ స్కిల్స్‌పై ప్రాధాన్యం పెంచుకోవాలని సూచించారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థుల్లో మార్పులు రావాలన్నారు. విద్యార్థులు తమ విలువైన సమయాన్ని అంతర్జాలంలో కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలతో గడపాలన్నారు. సమాజమే అనేక నైపుణ్యాలు నేర్పుతుందని పేర్కొన్నారు. సోషల్ మీడియాకు బానిస కావొద్దని, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.

ఫుట్‌పాత్‌లపై నిర్మాణాల తొలగింపు

వరంగల్ అర్బన్: కాజీపేట నిట్ నుంచి వడ్డేపల్లి వరకు ఫుట్‌పాత్‌లపై ఉన్న నిర్మాణాలను బల్దియా డీఆర్ఎఫ్ సిబ్బంది గురువారం తొలగించారు. గ్రేటర్ వరంగల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశాల మేరకు స్మార్ట్‌సిటీ భాగంలో నగరంలో కూడళ్లు, రహదారుల సుందరీకరణ నేపథ్యంలో ఫుట్‌పాత్‌లపై ఉన్న డబ్బాలు, తోపుడు బండ్లను తొలగించారు. ఫుట్‌పాత్‌లపై వ్యాపారం చేయకూడదని టౌన్ ప్లానింగ్ అధికారులు హెచ్చరించారు.



కాజీపేట నిట్ రోడ్డులో ఫుట్‌పాత్‌పై ఉన్న డబ్బాలను తొలగిస్తున్న బల్దియా డీఆర్ఎఫ్ సిబ్బంది

మహా ధర్నాలను విజయవంతం చేయాలి



ప్రచారంలో పాల్గొన్న నాయకులు

నయీంనగర్: మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనాల అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11న జీడబ్ల్యూఎంసీ కార్యాలయం ఎదుట, 30న చలో హైదరాబాద్ మహా ధర్నాలను విజయవంతం చేయాలని టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొట్ల భిక్షపతి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పలయ్య పిలుపునిచ్చారు. డబ్బాల జంక్షన్, గోపాల్‌పూర్ జంక్షన్, రంగు బార్ జంక్షన్లలో ధర్నా కరపత్రాలతో గురువారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ జేఏసీ నాయకులు వేల్పుల ధర్మరాజు, సీఐటీయూ మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్, టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మున్నంగి రఘు పాల్గొన్నారు.

గణపతి దీక్షల స్వీకరణ



గణపతి దీక్షలు స్వీకరించిన స్వాములు

కాజీపేట: కాజీపేట శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో పలువురు భక్తులు గణపతి దీక్షలను గురువారం స్వీకరించారు. ఆలయ వ్యవస్థాపకుడు, భద్రకాళి దేవస్థాన ఆస్థాన పండితుడు ఐనవోలు అనంత మల్లయ్యశర్మ సిద్ధాంతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు దీక్షా నియమాలను ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు శర్మ వివరించారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ రవి, పీఆర్వో మణిదీప్, సుధీర్ పర్యవేక్షించారు.

భక్తిశ్రద్ధలతో మద్విఖనస జయంతి



హసన్‌పర్తి: హసన్‌పర్తి మండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో మద్విఖనస జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్విఖనస సేవా సమితి ఆధ్వర్యంలో విఖనస మహర్షి ప్రతిమకు పంచామృతాభిషేకం, విశేష అర్చనలు, పూజలు జరిగాయి. ఈ సందర్భంగా సేవా సమితి కోశాధికారి డాక్టర్ అజిత్‌కుమార్ మాట్లాడుతూ అత్యంత ప్రాచీన చరిత్ర గల వైఖానస ఆగమ శాస్త్రాల అనుగుణంగానే ప్రపంచవ్యాప్తంగా అధ్యాత్మిక ఆరాధన కేంద్రాలు వెలిసినట్లు వివరించారు. ఈ కార్యక్రమలో అర్చకులు వేదాంతం పార్థసారథి, సంపత్, స్థానికులు రాంబాబు, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధే బీజేపీ లక్ష్యం

నడికూడ: దేశంలోని అన్ని వర్గాలను అభివృద్ధి పథంలో నడిపించడమే బీజేపీ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. మండలంలోని వెంకటేశ్వరపల్లిలో బీజేపీ నేత డాక్టర్ కాళీప్రసాద్‌తో కలిసి వెంకటేశ్వరస్వామి దేవాయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బీఆర్ఎస్‌కు వేసినట్లేనని, కేసీఆర్ ప్రభుత్వం కేవలం హామీల ప్రభుత్వమేనని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అనంతరం బీజేపీ నేత డాక్టర్ కాళీప్రసాద్ మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు చెంచాలతో ఆస్తులు తవ్వుకుంటే, ప్రస్తుతం కేసీఆర్ ప్రభుత్వం జేసీబీలతో తెలంగాణ ఆస్తులను కొల్లగొడుతున్నారని అన్నారు. గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 30 మంది నాయకులు పార్టీలో చేరగా ఆయన కండువా కప్పి ఆహ్వానించారు. బీజేపీ బలోపేతానికి ప్రతిఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి, జయంత్‌లాల్, రాజవీరు, రాజ్‌కుమార్, సురేష్, రవీందర్, తిరుపతి, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భిక్షపతి

నేరాలకు పాల్పడితే పీడీయాక్టే

ధర్మసాగర్(వేలేరు): మండలంలో ఎవరైనా నేర కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హరిత హెచ్చరించారు. వివిధ గ్రామాలకు చెందిన రౌడీషీటర్లను గురువారం పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా, ఎవరినైనా శారీరకంగా, మానసికంగా వేధింపులకు, దౌర్జన్యాలకు పాల్పడినా, ప్రోత్సహించినట్లు ఫిర్యాదు అందినా పీడీయాక్టు నమోదు చేస్తామని హెచ్చరించారు. వివిధ పంచాయితీల్లో మధ్యవర్తిగా వెళ్లి గొడవలు సృష్టించే ప్రయత్నం చేస్తే చట్టపరంగా వ్యవహరిస్తామని అన్నారు. గ్రామాల్లోని ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్‌శాఖ పకడ్బందీ నిఘా ఉంచుతుందని అన్నారు. రౌడీషీటర్లపై ఎలాంటి ఫిర్యాదు అందినా కఠిన చర్యలు తప్పవన్నారు.



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్సై

ఫాదర్ కొలంబోకు ఘన నివాళి



కరుణాపురంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న పీఠాధిపతులు

ధర్మసాగర్: మండలంలోని కరుణాపురంలో విచారణ గురువు ఫాదర్ సుధాకర్ ఆధ్వర్యంలో గురువారం ఫాదర్ కొలంబో 14 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఓరుగల్లు పీఠాధిపతులు డాక్టర్ ఉడుముల బాల ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సంర్భంగా కొలంబో విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఫాదర్ కొలంబో ఓరుగల్లు మేత్రాసనానికి, కరుణాపురం విచారణకు చేసిన సేవలను వారు స్మరించుకున్నారు. నేటి యువత కొలంబోను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కరుణాపురం గ్రామ సర్పంచ్ కలకోటి అనిల్‌కుమార్, మాజీ ఎంపీటీసీ వసంత, గ్రామ పెద్దలు రాజారపు దేవయ్య, పాశం సంజీవ, రాజారపు విమల, యూత్ అధ్యక్షుడు గాదె తరుణ్, గుర్రపు ప్రవీణ్, నరేష్, పవన్, భార్గవ్, వంశీ, నిర్మల్, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

రహదారి బురదమయం

- ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు, ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- సమస్యను పరిష్కరించాలని కోరుతున్న ప్రజలు

హసన్‌పర్తి: నగరంలోని ఒకటవ డివిజన్ పెగడపల్లి రోడ్డు బురదమయంగా మారింది. అలాగే, ఆ రోడ్డుపై అక్కడక్కడ గుంతలు ఏర్పడడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారి కావడంతో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటోంది. ఈక్రమంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. బురదలో నుంచి వాహనాలు వెళ్తున్నప్పుడు మురుగునీరు మీద పడుతోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

బస్తీబాటలో వినతిపత్రం ఇచ్చా..



బస్తీబాట సందర్భంగా ఒకటవ డివిజన్‌లో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి పత్రం అందించా. ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదు. పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి సమస్యలను తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు. - అరుణకుమారి, కార్పొరేటర్



రోడ్డుపై నిలిచిన బురద

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ అర్బన్:
9951602875 9505507575
9010299096 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎన్. కల్యాణ్ (S.R): 8686236437 (ఎల్కతుర్తి)
కె. సుధాకర్ (A.C.O): 9177258410 (హన్మకొండ)